పోలియో రహిత సమాజం నిర్మిద్దాం..

పల్స్‌పోలియో విజయవంతం

పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అన్నారు. ఆదివారం నాడు నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో విజయవంతం అయింది. ఈ మేరకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయనున్నారు.



కూసుమంచి: పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రమీల

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో పలు డివిజన్లలో ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్పొరేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు చుక్కలు వేశారు.

కూసుమంచి: మండలంలో మొత్తం 5,244 మందికి గానూ 4,802 మందికి పిల్లలకు (95 శాతం) పోలియో చుక్కలను వేశారు. కూసుమంచిలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రమీల ప్రారంభించారు.

నేలకొండపల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ఎంపీపీ వజ్జా రమ్య పోలియో చుక్కలను వేశారు. ప్రారంభించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, వైద్యాధికారి ఆర్.శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కోనాయిగూడెంలో పీహెచ్ఎస్ కర్నాటి వాణి కార్యక్రమం ప్రారంభించారు.

ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: నగరంలోని అల్లీపురంలో కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు పోలియో చుక్కలు వేశారు. రఘునాథపాలెం మండలంలోని చిమ్మపుడి గ్రామంలో వైస్ ఎంపీపీ గుత్తా రవి, స్పెషల్ ఆఫీసర్ అరుణ జ్యోతి ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎంలు దేవిక తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో ఎంపీపీ బెల్లం ఉమా పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో మొత్తం 89 శాతం పల్స్‌పోలియో నమోదైనట్లు ఆమె తెలిపారు.

కామేపల్లి: చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీపీ బానోత్ సునీత అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల పంపిణీని ఆమె ప్రారంభించారు. మండలంలో 3,757 మంది చిన్నారులకు పోలియో చుక్కలను వేసినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి చందన తెలిపారు. ఎంపీడీఓ రవీందర్, వైద్యాధికారి శిరీష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కామేపల్లిలో..

తిరుమలాయపాలెం: మండలంలోని తిరుమలాయపాలెం, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయ్యింది. తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 96 శాతం, సుబ్లేడు ఆరోగ్య కేంద్రం పరిధిలో 88శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీపీ మంగీలాల్, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, డాక్టర్లు వసుంధర, రామారావు, హెచ్ఈఓ నరేష్ పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: 51వ డివిజన్‌లో..



నేలకొండపల్లి: కోనాయిగూడెంలో..



ఖమ్మంరూరల్: చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ బెల్లం ఉమ



ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: అల్లీపురంలో..



చిమ్మపుడిలో..



తిరుమలాయపాలెంలో..



ఖమ్మం జెడ్పీ సెంటర్‌లో..

క్లుప్తంగా

విరాళం అందజేత



ఆలయ కమిటీకి నగదు అందజేస్తున్న దాతలు

ఖమ్మం అర్బన్: నగరంలోని 4వ డివిజన్‌లోని కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డులోని శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి బల్లేపల్లికి చెందిన యలగందుల వెంకటేశ్వర్లు–నాగేంద్ర, సందీప్–రేణుక దంపతులు రూ.1,00,116 అందించారు. ఆ నగదును ఈ మేరకు ఆదివారం ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్ము భాస్కర్‌రావు, కార్యదర్శి సూరంశెట్టి నర్సింహారావులకు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు గుండోజు రామాచారి, మట్టంపల్లి నాగేశ్వరరావు, యలమందుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో పూజలు

కామేపల్లి: తాళ్లగూడెం గ్రామంలోని శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మతల్లి దేవాలయంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు హాజరై పూజలు చేసి ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ముత్యం రామకృష్ణ, పెరుగు అచ్చయ్య, ఎర్రబోయిన నాగేశ్వరరావు, అండగాల వెంకటేశ్వర్లు, వంకాయలపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

కామేపల్లి: తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా 23వ మహాసభను ఈ నెల 5న ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు దారా సుందర్‌రావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభకు జిల్లాలోని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ వైద్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

వ్యాధులపై అవగాహన అవసరం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

ఖమ్మం వైద్యవిభాగం: అరుదైన వ్యాధులపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)హాలులో అరుదైన వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ డిసిజెస్ ప్రెసిడెంట్, సీఈఓ ప్రొఫెసర్ రామయ్య ముత్యాల మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణే లక్ష్యమన్నారు. ఈ సదస్సులో విజయ్ మోహన్ సూరి, సామినేని రాఘవులు, మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఊరుపేరు భైరవకోన
వినోద	ఆపరేషన్ వాలెంటైన్
సాయిరాం	డ్యూన్
ఆదిత్య	కిక్
శ్రీనివాస	చారి 111
సుందర్	హను–మాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	3
వంకాయ	36		20
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	56	చుక్కకూర	3
బీర	36		20
దొండ	26	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటు చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	50		10
క్యాబేజీ	24	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	25		20
ఆలుగడ్డ	24	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	36	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం

సమాచారం..

నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలో సోమవారం మంచి నీటి సరఫరా ఉండదని కెఎంసీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జీళ్లచెరువు నుంచి ఖమ్మం వచ్చే వాటర్ పైపు లైన్ మరమ్మతులు ఉన్నందున ఖమ్మం లో వాటర్ సప్లై కి అంతరాయం ఏర్పడింది అని అన్నారు. దీనితో ఖమ్మంలో ఎక్కడ మంచినీటి సరఫరా చేయబడదని, నగర ప్రజలందరూ గమనించాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో..

ఖమ్మంరూరల్: రాబోయే వేసవి కాలం దృష్ట్యా, విద్యుత్ లైన్‌లో లోడ్ పెరగకుండ, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏదులాపురం సెక్షన్ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని 11 కేవీ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ మెయింటెనెన్స్ పనులు చేయనున్నట్లు ఏఈ క్రాంతి సింహ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం ఏదులాపురం, గుర్రాలపాడు పంచాయతీల్లో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

రఘునాథపాలెం: మరమ్మతుల దృష్ట్యా మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. కామంచికల్, ముత్యాలగూడెం, పడమటితండ, జాన్‌బాద్‌తండా ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే కనకయ్య పర్యటన..

కామేపల్లి: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పాల్గొననున్నట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న సీసీ రోడ్లు నిర్మాణాల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

కూసుమంచి: కూసుమంచి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.వేణుగోపాల్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



మాట్లాడుతున్న రెహనాబేగం

ఖమ్మం సహకారనగర్: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ రెహానా బేగం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ కుమారి మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సిద్ధించిందని, దానిని నిలబెట్టుకునేందుకు మహిళలు ఉద్యమాలలో విరివిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు షేక్.యూసఫ్ సైదా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, నాయకులు కంగల గీత, బుర్రి వెంకన్న, షేక్ రంజాన్, పి సురేష్, రోజా, లక్ష్మికుమారి, లక్ష్మీ, నర్మదా, సౌభాగ్య లక్ష్మీ, ఏ. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

నేలకొండపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య అన్నారు. మండలంలోని అమ్మగూడెంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రహదారి నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కుంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. అన్ని పంచాయతీల్లో దశల వారీగా రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు వివరించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇక నుంచి అభివృద్ధిని మంత్రి పరుగులు పెట్టించే కార్యక్రమం మెదలైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, అడపాల రామారావు, వాసంశెట్టి వేణు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రమ్య

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న మస్తాన్

తిరుమలాయపాలెం: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్, మెనూ బిల్లులను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్స్ రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, పవన్, కిట్టు, సర్వేందర్ మహేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

కామేపల్లి: కామేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి (2003–04) చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 20 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో సందడిగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు కుర్చీ, బల్లాను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శైలా, అప్పటి గురువులు నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, షరీఫ్, లక్ష్మీనారాయణ, జగ్గయ్య, బాలరాజు, గోపాల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దంపతులకు పురస్కారాలు



పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందుకుంటున్న కృష్ణ శర్మ, శివానీ దంపతులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీ భ్రమరాంబికా సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానం వంశపార్య అర్చకులు దాములూరి కృష్ణ శర్మ, ఆయన సతీమని శివానీలకు పురస్కారాలు లభించాయి. ఉగాది మహోత్సవాన్ని పురస్కరించుకొని సర్ సీవీ రామన్ అకాడమీ సాంస్కృతిక సంస్థ, రుద్రాక్ష వైభవ ఆధ్యాత్మిక పీఠం 28వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ హరిహర కళాభవనంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పురస్కారాలను అందించి శాలువాలతో సత్కరించారు. జ్యోతిష్య శాస్త్రంలో గుర్తింపు పొందిన దాములూరి కృష్ణ శర్మకు శైవాగమ జ్యోతిష్య వైభవ ప్రపూర్ణ పురస్కారం, దాములూరి శివానీకి జ్యోతిష్య మహిళా రత్న పురస్కారాలను, సువర్ణ ఘంటా కంకణాలు, ప్రశంసా పత్రం అందించారు. విగ్రహ ప్రతిష్ట విభాగంలో ఖమ్మం నగరానికి చెందిన అనిల్ శర్మ, ముదిగొండ మండలం కమలాపురం గ్రామానికి చెందిన వంశీ శర్మలకు కూడా పురస్కారాలు లభించాయి. ఈ కార్యక్రమంలో సీవీ రామన్ అకాడమీ సాంస్కృతిక సంస్థ, రుద్రాక్ష వైభవ ఆధ్యాత్మిక పీఠం ప్రతినిధులు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, హాస్యనటులు జెన్ని, పగడాల అశోక్, కాదంబరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ నెలలో అవతరించిన ఖురాన్



మాట్లాడుతున్న జాఫర్‌మతిన్

ఖమ్మం మామిళ్లగూడెం: ఖురాన్ మానవాళికంతటికి మార్గ దర్శకమని,రంజాన్‌నెలలో ఈ గ్రంథం అవతరించిందని జమాతె ఇస్లామీ హింద్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ అధినేత ఎండి.జాఫర్‌మతిన్ అన్నారు. ఆదివారం రంజాన్ నెల స్వాగత సమావేశం సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ఉపవాసంలో ఉపవాసాలు ఉంటూ ఏవిధమైన సత్కార్యాలు, దానధర్మాలు చేస్తున్నామో మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ ఖాన్, ఖిల్లా డివిజన్ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్, ఖాసీం, ఇలియాస్, గౌస్, షయాజ్ ,షేక్‌మాలిక్, ఇంతియాజ్ నిహాల్ అహ్మద్, అబిద్, గఫార్, బియాబాని, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థి దశ నుండే చదువుతో సమాజంపై అవగాహన పెంపొందించుకోవాలని ఎస్సీ డీడీ కస్తాల సత్యనారాయణ సూచించారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్సీ బాలుర బి వసతిగృహంలో హాస్టల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... పాఠశాల వయస్సు విద్యార్థులకు కీలకమని అన్నారు. ఇక్కడ ప్రతి అంశాన్ని నేర్చుకునేందుకు వీలుంటుందన్నారు. గురువులు బోధించే విద్యను నేర్చుకుంటే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. పదవ తరగతిలో ప్రతి విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణలవ్వాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎస్సీ సంక్షేమ శాఖ వసతిగృహ విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాలపై నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సీడబ్ల్యూఓ ఏ.శ్రీలత, వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, సంక్షేమ అధికారులు ఎస్.నాగేశ్వరరావు, కె.తిరుపతిరావు, విజయ, ఎం.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐఐహెచ్‌టీతో వ్యాపార నైపుణ్యం



మాట్లాడుతున్న కమర్తపు మురళి

ఖమ్మం మామిళ్లగూడెం: ఐఐఎహెచ్‌టీ ఏర్పాటు చేయటంతో విద్యార్థులకు సాంకేతిక కోర్సులు డిజైనింగ్, మార్కెటింగ్, వ్యాపార నైపుణ్యం మెరుగుకు దోహదపడుతుందని తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ చేనేత సాంకేతిక సంస్థ ఐఐఎహెచ్‌టీ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. దీని మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, టెక్స్‌టైల్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాసబాబు, జనార్దన్, బండారు శ్రీను, సంపత్‌కుమార్, వీరభద్రం, శ్రీనివాస్, మధు, సత్యనారాయణ, కొండల్‌రావు, సునిత, సంధ్యరాణి తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్యమిత్ర' కన్వీనర్‌గా వెంకట్రామయ్య



నియామక ప్రతం అందుకుంటున్న వెంకట్రామయ్య

ఖమ్మంరూరల్: ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ జిల్లా కన్వీనర్‌గా గద్దె వెంకట్రామయ్యను నియమిస్తూ సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికపండ్ల అశోక్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని రెడ్డిపల్లి మారెమ్మ ఆలయ ప్రాంగణంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి పరికపండ్ల నరహరి వెంకట్రామయ్యకు నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ మేరకు పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు హెల్ప్‌లైన్ ఏర్పాటు

నేలకొండపల్లి: ప్రజాపాలన దరఖాస్తులు తప్పులు సరిదిద్దుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎం.యర్రయ్య అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిసెంబర్, జనవరి నెలలో ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల కోసం మండల కేంద్రంలో సోమవారం హెల్ప్ డెస్కను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులలో ఏమైనా తప్పులు, పొరపాట్లు జరిగితే సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

కామేపల్లి: ప్రభుత్వాస్పత్రిలో అందజేస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి చందన అన్నారు. ఆదివారం స్థానిక పీహెచ్‌సీలో ఊట్కూర్, ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు గర్భిణులకు సాధారణ ప్రసవాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని, వైద్య సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఇద్దరు బాలింతలకు కిట్లు అందజేశారు.



బాలింతకు కిట్‌ను అందజేస్తున్న వైద్యాధికారి చందన